

వయోజన విద్యా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి -అనంతగిరి: మండలంలోని కొండిబ గ్రామ పంచాయతీ కేంద్రంలో వయోజన విద్య కేంద్రం ప్రారంభించారు. సమిత స్వచ్ఛంద సంస్థ, రోటరీ ఇండియా లిటరసీ మిషన్ కోల్‌కత్తా సహకారంతో ఆ సంస్థ కార్యదర్శి డి.వీరభద్ర రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా స్థానిక జెడ్పిటిసి దీసరి గంగరాజు, ఎంపీపీ శెట్టి నీలవేణి హాజరై వయోజన విద్యా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గిరిజన ప్రాంతంలో స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి నిరక్షరాశులకు విద్యాభ్యాసం అందించేందుకు ముందుకు రావాలన్నారు.అక్షరాస్యత నిర్మూలనకు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు. రోటరీ సంస్థ ప్రతినిధులు ఎం వెంకటేశ్వరావు, డి వీరభద్రరాజులు మాట్లాడుతూ, అనంతగిరి, అరకు, రావికమతం మండలం కేంద్రంలో 80 వయోజన విద్యా కేంద్రాలు ఏర్పాటు చేసి 3210 కేంద్రాలను ఎంపిక చేసి తద్వారా నిరక్షరాశులకు అక్షరాసులుగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పంచాడి.పున్నమ్మ, సంస్థ మండల ప్రతినిధులు డి బుద్ధరాజు, అప్పలరాజు, జై సింహాద్రి పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి

-కలెక్టర్ సుమిత్‌కుమార్ - జగనన్నకు చెబుదాంకు 305 విజ్ఞప్తులు



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-జి.మాడుగుల: మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రజలు తమ సమస్యలను విన్నపాల రూపంలో తగు పరిష్కారం కోసం కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు సమర్పించారు. రికార్డు స్థాయిలో 305 విన్నపాలు సమర్పించటం విశేషం. కలెక్టర్ ఆదేశాల మేరకు సంయుక్త కలెక్టర్ తో సహా జిల్లా అధికారులందరూ మండల స్థాయి స్పందనకు హాజరు కావటంతో ప్రజలు పెద్ద ఎత్తున సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. అందులో అధిక శాతం పంచాయతి రాజ్, రహదారులు భవనాలు, గృహ నిర్మాణ, ఆర్.డబ్ల్యుఎస్ శాఖలకు చెందిన దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలకు మరింత చేరువగా మెరుగైన సేవలు అందించటానికి, వారి సమస్యలు అత్యంత దగ్గరగా పరిశీలించటానికి మండల స్థాయి జగనన్నకు చెబుదాం స్పందన వేదికగా ఉందని చెప్పారు. సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం వచ్చినందున సమస్యకు పరిష్కారం దొరుకుతుందనే నమ్మకంతో ప్రజలు విజ్ఞాపనలు సమర్పించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా జిల్లా యంత్రాంగం కృషి చేయాలని, ప్రతి సమస్యపై ఒక విచారణ అధికారిని నియమించి సకాలంలో పరిష్కారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జేసి జే. శివ శ్రీనివాసు, తహసిల్దార్ కే. అప్పల స్వామి, ఎంపిడిఓ ఆర్. లోహిత్ జయ సాగర్, ఎంపిపి కే. పద్మ, జెడ్పిటిసి డా. వెంకట లక్ష్మి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పిఒ

పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

ఐటిడిఎ పిఒ వి.అభిషేక్

ప్రజాశక్తి-పాడేరు: గిరిజన మహిళలను పారిశ్రామిక వేత్తలుగా మార్చడమే వన్ ధన్ వికాస కేంద్రాల లక్ష్యమని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ అన్నారు. ట్రైబల్ కో - ఆపరేటివ్ మార్కెటింగ్ డెవలప్మెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ట్రైఫెడ్) అందిస్తున్న సహకారాన్ని గిరిజన మహిళలు సద్వినియోగం చేసుకొని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని సూచించారు. స్థానిక కాఫీ హౌస్ లో ఐటిడి ఏ, వెలుగు,ట్రైఫెడ్ సంయుక్తంగా విడివికెల ఉత్పత్తులపై శుక్రవారం ఏర్పాటు చేసిన ట్రైబల్ ఆర్టిజాన్ ఎంపవర్మెంట్ మేళాకు పిఓ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని సూచించారు.విడివికెల ఆధ్వర్యంలో అదనపు విలువలను జోడించిన గిరిజన ఉత్పత్తులను ఇతర రాష్ట్రాలలో విక్రయించాలని చెప్పారు. ఏజెన్సీలో సాగు చేస్తున్న ఆర్గానిక్ కాఫీ ప్రపంచ స్థాయిలో మంచి గుర్తింపు పొందిందన్నారు. జి 20 సదస్సులో జి 20 దేశాల ప్రతినిధులకు భారత ప్రధాని అరకు కాఫీని బహుమతులుగా అందించారని చెప్పారు. గిరిజన ఉత్పత్తులు రాష్ట్రాలు దాటి వెళ్లాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ట్రైఫెడ్ ఆర్ఎం ఎస్.శ్రీనివాసన్ మాట్లాడుతూ, గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తామన్నారు. విశాఖపట్నంలో రెండు విడివికె మార్గాలు ఉన్నాయని, మరొక మార్గాన్ని విశాఖ బీచ్‌లో ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం విడివికెలు ఉత్పత్తులపై ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. చీపుళ్ల తయారీ, పసుపు, తెల్లరాజ్మా, ఎర్ర రాజ్మా బీపుళ్లు, అల్లం పౌడర్, కాఫీ పౌడర్, శీకాయ పౌడర్, పాలపిండి, కొర్రలు, జీడిపప్పు, చిరుధాన్యాల బిస్కెట్లు తయారీలను ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి డి వి. మురళి, కాఫీ బోర్డు డిడి రమేష్, జి సిసి డి ఎం సింహాచలం, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సి. హెచ్ దేవి, వెలుగు సిబ్బంది, విడివికెల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



సిఐ, ఎస్ఐలతో మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి తుహిన్ సిన్హా

గంజాయి సాగు, రవాణాపై కఠిన చర్యలు

- అల్లూరి జిల్లాలో ఎస్‌పి తుహిన్ సిన్హా

ప్రజాశక్తి-కొయ్యూరు

గంజాయి సాగు, రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్‌పి తుహిన్ సిన్హా ఆదేశించారు. మండలంలోని కొయ్యూరు, మంప పోలీసు స్టేషన్లను జిల్లా ఎస్పీ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆయా స్టేషన్లలోని రికార్డులను పరిశీలించారు. గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సీఐ, ఎస్ఐలకు సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌తో మారుమూల ప్రాంతాల ప్రజలకు చేరువ కావాలన్నారు. అనంతరం ఎస్‌పి మీడియాతో మాట్లాడుతూ మావోయిస్టు ప్రభావిత గ్రామాల్లో ప్రజల సమస్యలపై ఆరా తీసి, ఆయా గ్రామాల అభివృద్ధి దిశగా చెందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు సీఐ ఎ.స్వామినాయుడు, ఎస్ఐ రాజారావు, మంప ఎస్ఐ లోకేష్ కుమార్ పాల్గొన్నారు.

గిరిజన చట్టాలు నిర్వీర్యం : సిపిఎం

ప్రజాశక్తి:-చింతపల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు ప్రత్యేకించి ఏ రకమైన అభివృద్ధి, సంక్షేమం తీసుకురాలేదని, ఉన్న చట్టాలు హక్కులు నిర్వీర్యం చేస్తున్నాయని సిపిఎం అల్లూరి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. శుక్రవారం సిపిఎం పాడేరు నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం చింతపల్లి పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు జీకే మండల కార్యదర్శి అంపురంగి బుజ్జిబాబు అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ, గిరిజనులకు రక్షణగా ఉన్న 1/70 ప్రభుత్వాల చుట్టంగా మారిందని మండిపడ్డారు. ఇటువంటి పరిస్థితుల్లో గిరిజనుల అభివృద్ధి ఎలా సాధ్యమన్నారు. జీవో 3కు చట్టబద్ధత చేయడం, 1/70 చట్టం కాపాడటం, గిరిజనులు పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధర ఇస్తూ ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు.

వ్యవసాయాన్ని అభివద్ధి చేసి ధాన్యం ఎగుమతులు కేంద్రాలు ఏర్పాటు చేయటం. కాఫీ. మొక్కజొన్న. పసుపు జీడి పిక్కలు. అడ్డాకులు. చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి గిరిజన యువత యువకులకు ఉపాధి కల్పించటం. సీలేరు జెన్కోలో స్థానిక చదువుకున్న గిరిజల్లకే ఉపాధి కల్పించడం. తాగు సాగునీరు గ్రామాల యూనిట్గా తీసుకొని అభివృద్ధి చేయడం వంటి ఎజెండా



మాట్లాడుతున్న సిపిఎం నేత చిన్నయ్యపడాల్

పెట్టుకొని అన్ని రాజకీయ పార్టీలు ముందుకు రావాలని కోరారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వంటి గిరిజనుల భూమికి అడవికి జీవితాలకు నాశనం చేసే వాటిని గిరిజనులు వ్యతిరేకిస్తారని, లెటరైట్, మైనింగ్ వంటి తవ్వకాలు పెస గ్రామసభలు అనుమతులు లేకుండా దొడ్డి దారిన దోచేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల కార్యదర్శులు . పాంగి ధనుంజయ్ (చింతపల్లి), ఎల్ సుందర్రావు (పాడేరు), సాగిన ధర్మానపడాల్ (జిమాడుగుల), ఎస్ సూరిబాబు(కొయ్యూరు) తో పాటు గడుతురు సత్యనారాయణ, సాగిన చిరంజీవి వై అప్పలనాయుడు పాల్గొన్నారు.

డ్రోన్ కెమెరాలతో గంజాయి సాగు గుర్తింపు

ప్రజాశక్తి-పెదబయలురూరల్: మండల పరిధిలోని కుంతుర్ల, కిముడు పల్లి, వనభంగి, పెదాకొడాపల్లి, తదితర పంచాయతీ పరిధిలో గత నాలుగు రోజులుగా గంజాయి సాగును డ్రోన్ కెమెరాల సహాయంతో పెదబయలు పోలిస్టేషన్ హౌస్ ఆఫీసర్ పి.మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో గుర్తించారు. పంచాయతీలలో ఎవరైతే చట్ట విరుద్ధంగా గంజాయి సాగు చేస్తున్నారో, వారిని పక్కగా గుర్తించి కేసు నమోదు చేస్తామని ఎస్ఐ తెలిపారు. గంజాయి సాగుకు దూరంగా ఉండాలన్నారు.



గంజాయి తోట



మాట్లాడుతున్న నంబుత్రి

సచివాలయ సేవలపై ఆరా

ప్రజాశక్తి:-చింతపల్లి: చింతపల్లి గ్రామ సచివాలయంలో సచివాలయాల పనితీరు, స్థితిగతులపై స్పెషల్ ఆఫీసర్ ఈశ్వరం నంబుత్రి పర్యవేక్షించారు. శుక్రవారం ఆయన సచివాలయంలో సిబ్బందితో సమావేశమయ్యి పంచాయతీ స్థితిగతులు సచివాలయం సిబ్బంది కు సూచనలు ఇచ్చారు. స్థితిగతులపై ఆరా తీశారు. గ్రామ సర్పంచ్ దురియ పుష్పలత, ఈవోపిఓఆర్డి శ్రీనివాసరావు, పంచాయతీ సెక్రెటరీ కె. శ్రీనివాసులు పాల్గొన్నారు.

బాబు ఆరోగ్యం క్షీణిస్తే వైసిపిదే బాధ్యత

- టిడిపి రాష్ట్ర ఎస్‌టి సెల్ అధ్యక్షుడు సివేరి దొన్ను దొర

ప్రజాశక్తి- అరకులోయ రూరల్: చంద్రబాబు ఆరోగ్యం క్షీణిస్తే వైసీపీదే పూర్తి బాధ్యత వహించాలని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు సివేరి దొన్నుదొర తెలిపారు. శుక్రవారం పెదలబుడు పంచాయితీ కార్యాలయం ఆయన స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న చంద్రబాబు నాయుడు ఆరోగ్యం క్షీణిస్తుందని వైద్యులు నిర్ధారించారని అయన తీవ్ర



మాట్లాడుతున్న దొన్నుదొర

అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. సుమారు నాలుగు రోజులుగా చంద్రబాబు నాయుడు చర్మ సమస్యలతో బాధపడుతుంటే వైసీపీ ప్రభుత్వం మొద్దు నిద్రపోతుందని విమర్శించారు.ఆయన ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, కె.నాగరాజు, నీరజ, బూర్జలక్ష్మి, జగన్నాథం పాల్గొన్నారు.

అసెంబ్లీ తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలి

ప్రజాశక్తి-డుంబ్రిగుడ: బోయ/వాల్మీకులను, బెంతు ఒరియాలను ఎస్‌టి జాబితాలో చేర్పించడానికి అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ టి.సోమేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం అరకు వారపు సెంటర్‌లో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో అబివృద్ధి చెందిన బోయ,బెంతు ఒరియా బీసీ ఏ



మాట్లాడుతున్న సోమేశ్వరరరావు


కులస్తులను గిరిజన జాబితాలో చేర్పించడానికి తీర్మానం చేయడం విచారకరమన్నారు. దీంతో నిజమైన ఆదివాసి గిరిజనులు మరింత వెనుకబాటు గురికావాల్సి వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు పి చిన్నస్వామి బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కే.పోతురాజు, ఎస్ భగత్ రామ్, మాజీ సర్పంచ్ మధు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్ఎంపిల వైద్య సేవలు కొనసాగించాలి

సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు

ప్రజాశక్తి-విఆర్.పురం

ఏజెన్సీలోని మారుమూల గ్రామాల ప్రజలకు ఆర్ఎంపిల ద్వారా ప్రాథమిక వైద్యం అందుతోందని, దానిని కొనసాగించాలని సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోనూ, జిల్లాలోనూ ఎక్కడా లేని విధంగా విఆర్.పురం మండలంలో ఆర్ఎంపిల వైద్యాన్ని అధికారులు నిలిపి వేయటం సరికాదని, వారు పరిమితంగా సేవలు అందించేందుకు సహకరించాలని కోరారు. మండలంలోని పెద్దమట్టపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన ఎన్నో ఏళ్లుగా ఆర్ఎంపిల వైద్యం ఉందని, ఎన్నో కుటుంబాలు రక్షించబడిన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు. కొల్లూరు, గొందురు, కుందులూరు, గుల్లేటివాడ తదితర ఏజెన్సీ ప్రాంతంలో ఎవరూ వెళ్లే పరిస్థితి లేదని, ఇప్పటికీ ఎంత అర్ధరాత్రి సమయంలో కూడా ఫోన్ ద్వారా సమాచారం ఇస్తే ఆర్ఎంపిలు వచ్చి ప్రాథమిక చికిత్స చేస్తున్నారని తెలిపారు. పైకంతో సంబంధం లేకుండా చికిత్సలు చేస్తున్నారని, నిరుపేదలకు గ్రామీణ వైద్యుల సేవలు అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామీణ వైద్యుల సేవల్లో ఏమైనా లోపాలు ఉంటే వాటిని సవరించే రీతిలో



మాట్లాడుతున్న సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు

చర్యలు తీసుకొని, ఆర్ఎంపిల వైద్యాన్ని కొనసాగించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు వడ్లది రమేష్, కారం సత్తిబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో ప్రజలకు సంపూర్ణ వైద్యం : పిఒ



వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఐటిడిఎ పిఒ అభిషేక్

ప్రజాశక్తి-పాడేరు

ప్రజలకు సంపూర్ణ వైద్యం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహిస్తోందని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ అన్నారు. స్థానిక పాత పాడేరు గ్రామ సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షా వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. వైద్య శిబిరం వద్ద ఏర్పాటు చేసిన రిజిస్ట్రేషన్ కౌంటర్లు, మందుల పంపిణీ, స్క్రీనింగ్ పరీక్షలు, రక్త పరీక్షలు, విభాగాలను,పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ స్టాల్ను పరిశీలించారు. రోగులతో మాట్లాడి జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమంలో అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ అందరికి సంపూర్ణ ఆరోగ్యం ఉండాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్యాధికారులు ఇచ్చిన మందులు సక్రమంగా వినియోగించాలని చెప్పారు. కొంత మంది రోగులతో మాట్లాడుతూ మద్యం వ్యసనానికి దూరంగా ఉండాలన్నారు. మందులు ఎలా ఉపయోగించాలో అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. కంటి వైద్య పరీక్షలు, సాధారణ వైద్య సేవలు, స్త్రీలకు వైద్య సేవలు, బి.పి., షుగర్ పరీక్షలు, హెమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్షా వైద్య శిబిరంలో సుమారు 350 మందికి వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి వి.మురళి, . వైద్యులు గోపాల క్రిష్ణ, ఎం. శివ రామకృష్ణ, జాఫర్ హుస్సేన్, కాటంరాజు, వైద్య సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

హుకుంపేట : మండలం లోని బాకురు పంచాయతీ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపిటిసి నాయిని రజిని, జడ్పీటీసీ రేగం మత్స్యలింగం శుక్రవారం ప్రారంభించారు. జడ్పిటిసి మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల్లో ప్రత్యేక నిపుణులను రప్పించి మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు, ఆర్ఐ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి : మండలంలోని నాన్ షెడ్యూల్ ఎన్ఆర్ పురం పంచాయతీలో సురక్ష కార్యక్రమంలో భాగంగా రోగులకు వైద్య పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎ ంపీపీ శెట్టి. నీలవేణి, వైద్యులు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

పెదబయలు : మండలంలో మావోయిస్టు ప్రభావితం ప్రాంతమైన గిన్నెలకోటలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సర్పంచీ సాగిని చిన్నతల్లి, ఎంపీటీసీ గడుతురి నిర్మల ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పూర్ణయ్య, మండల విద్యాశాఖధికారి కృష్ణమూర్తి పాల్గొన్నారు

విఆర్.పురం : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు శ్రీధర్, పెద్దమటపల్లి పంచాయతీ సర్పంచ్ వెట్టి లక్ష్మి అన్నారు. మండలంలోని పెద్దమటపల్లి పంచాయతీలోని పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని శుక్రవారం వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, నాయకులు కారం సత్తిబాబు, వడ్లది రమేష్, సచివాలయ కార్యదర్శి రామారావు, వైసిపి నాయకులు చిక్కాల బాలు, బొడ్డు సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, సచివాలయ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మహిళకు కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

అందరికీ సంక్షేమ ఫలాలు

- పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

ప్రజాశక్తి-కొయ్యూరు

వైసిపి ప్రభుత్వ హయాంలో రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందాయని, ప్రతి గడపకూ ఆర్థిక ప్రయోజనం చేకూరిందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. కొయ్యూరు మండలం మఠం భీమవరం గ్రామ సచివాలయం పరిధిలోని పోతవరం, మఠం భీమవరం, చీడికోట, వాలుగూడెం, గొడుగు మామిడి తదితర గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా 321 గడపలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గడపకు ఆర్థిక సాయం ఎంత మొత్తంలో అందింది అన్న వివరాలను గణాంకాలతో సహా వివరించారు.

ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల పంపిణీ

కార్యక్రమంలో భాగంగా పలువురు లబ్ధిదారులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పంపిణీ చేశారు. పట్టాలతో రైతు భరోసా పథకంలో ఆర్థిక సహకారం కూడా అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్, వైస్ ఎంపీపీ అప్పన్న వెంకటరమణ, స్థానిక సర్పంచ్ బి.సువర్ణ కుమారి, ఎంపిటిసి తమర్బ యాదవ్, సర్పంచ్‌లు రేగటి ముసలి నాయుడు, రమేష్, కోడా రాజబాబు, వైసిపి నాయకులు సుధాకర్, జల్లి బాబులు, గాడి నాగమణి, రేముల గంగాధర్, నేలపు సూరిబాబు, గాడి అచ్చిరాజు, అల్లాడ నగేష్, ఉప సర్పంచ్ గొల్లోరి ముక్తమ్మ, గొల్లోరి జోగినాథ్, రాంబాబు, దొన్ను దొర, నూతన్ రాజు, రుక్మిణి, పలువురు నాయకులు పాల్గొన్నారు.



సంతలో కరపత్రం చేస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

'బాబుతో నేను' కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-కొయ్యూరు : టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ మండలంలోని డౌనూరు వారపు సంతలో బాబుతో నేను కార్యక్రమం నిర్వహించి ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిసిసి మాజీ చైర్మన్ ఎంవీవీ ప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టును జాతీయ స్థాయిలో ప్రతి ఒక్కరూ ఖండిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, చంద్రబాబుపై లేనిపోని కేసులు పెట్టి జైల్లోనే ఉంచి, మళ్లీ అధికారంలోకి రావాలని కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు జగన్ కుట్రలను గమనిస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత అనిశెట్టి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల విస్తృత తనిఖీలు

ప్రజాశక్తి -సీలేరు : ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు నుంచి గంజాయి అక్రమ రవాణా తరచూ జరుగుతుండడంతో పోలీసులు నిఘా పెట్టారు. జీకే వీధి మండలం సీలేరులో స్థానిక ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం సివిల్, సిఆర్పిఎఫ్ బలగాలతో విస్తతంగా తనిఖీలు నిర్వహించారు. ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు నుంచి వచ్చే పోయే వాహనాలను స్థానిక ఏపీ జెన్కో చెక్‌పోస్టు వద్ద నిలిపి, వాహనాలను, రికార్డులు పరిశీలించి అనుమానిత వ్యక్తుల ఆధార కార్డులు తదితర వివరాలు సేకరించి విడిచిపెట్టారు. గంజాయి అక్రమ రవాణా సాగించే స్థావరాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. ప్రధాన కుడళ్ళు వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

ప్రమాదాల నివారణకు స్టాపర్స్ ఏర్పాటు



మెయిన్‌రోడ్డులో ఏర్పాటు చేసిన ఇసుక డ్రమ్ములు స్టాపర్స్

ప్రజాశక్తి-అరకులోయ రూరల్:మండల కేంద్రం లోని అల్లూరి సీతారామరాజు పబ్లిక్ స్కూల్ బ్రిడ్జి, సినిమా హాల్ బ్రిడ్జి వద్ద ప్రమాదాలు జరగకుండా అరకువేలి పోలీసు శాఖ ఆధ్వర్యంలో రేడియమ్ స్టిక్కర్లతో ఇసుక డ్రమ్ములతో స్టాపర్స్ ఏర్పాటు చేసారు.అరకులోయ పర్యాటకులు కేంద్రం కావడంతో వాహనాలు రద్దీగా ఉండటంతో పాటు అతివేగంగా ప్రయాణిస్తున్న వాహనదారులకు అదుపుచేసే వేసేందుకు ప్రమాద స్థలాలు రహదారులో ప్రత్యేకంగా స్లైడింగ్ గుర్తులతో కలిగిన ఇసుక డ్రమ్ములు ఏర్పాటు చేస్తున్నట్లు అరకులోయ సర్కిల్ పోలీస్ శాఖ అధికారులు తెలిపారు.వాహనదారులు మితిమీరిన వేగంతో వెళ్లకుండా పరిమితి వేగంతో ప్రయాణం చేయాలన్నారు.

సెలవు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి- సీతమ్మధార : దసరా సెలవుల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు రాష్ట్రంలో అన్ని యాజమాన్యాలలోని విద్యాసంస్థలు తెరవడానికి వీలులేదని, నిబంధనలు అతిక్రమిస్తే తీవ్ర చర్యలుంటాయని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం హెచ్చరించారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో, సెలవులు పూర్తి కాలేదని, పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, వర్క్‌షాపులు పేరుతో తరగతులు నిర్వహిస్తే, పాఠశాల గుర్తింపు రద్దు చేయడంతోపాటు క్రిమినల్ కేసులకు సిఫార్సు చేస్తామని, ఇందులో ఎవరికీ మినహాయింపు లేదన్నారు. దీనిపై ఎంఇఒ, డిఇఒ, 1098 చైల్డ్‌లైన్‌కు, 1092 కాల్‌సెంటర్‌కు, ఇంకా secy.se.edn@gmail.com అలాగే apscpcr2018@gmail.comకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

ఆచార్య జోస్యులకు నివాళి



నివాళులర్పిస్తున్న తెలుగువిభాగం ఆచార్యులు

ప్రజాశక్తి- విశాఖపట్నం : ఆంధ్రవిశ్వకళాపరిషత్, తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన ఆచార్య జోస్యుల సూర్యప్రకాశరావు సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ప్రొఫెసర్ జి యోహాన్‌బాబు మాట్లాడుతూ ఆచార్య జోస్యుల సూర్యప్రకాశరావు ఎయు తెలుగు విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగ జీవితం ప్రారంభించి వార్డెన్‌గా, ఎన్ఎస్ఎస్ అధికారిగా పనిచేశారన్నారు. 12 భాషల్లో అనర్గళంగా మాట్లాడగల సత్తా ఉన్న బహుభాషా కోవిదుడన్నారు.కాశీ విశ్వవిద్యాలయంలో తెలుగు ఆచార్యులుగా ఆ విభాగ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేశారన్నారు. తెలుగు, సంస్కృతంలో సాహిత్యాన్ని సృష్టించారని కొనియాడారు. చెన్నయ్, నవసాహితి ఇంటర్నేషనల్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్ సూర్యప్రకాశరావు మాట్లాడుతూ గురువులను స్మరించుకోవడం గౌరవంగా ఉందన్నారు. కార్యక్రమంలో తెలుగు ఆచార్యులు డాక్టర్ ఎ.సీతారత్నం, డాక్టర్ ఎ.ఈశ్వరమ్మ, ఆచార్య బూసి వెంకటస్వామి, డాక్టర్ కట్టెపోగు రత్నకుమార్, డాక్టర్ పెండ్యాల లావణ్య, డాక్టర్ ఎ. వెంకటేశ్వర్లు (యోగి), కొప్పిశెట్టి కుశరాజు, నవసాహితి ఇంటర్నేషనల్ సంస్థ ప్రతినిధులు డాక్టర్ టి గోపీచంద్, యడవల్లి సుధాకర్, పి మాధవి, ఉండవల్లి సుజాతామూర్తి పాల్గొన్నారు.

26 నుంచి వైసిపి ఉత్తరాంధ్ర బస్‌యాత్ర



వివరాలు వెల్లడిస్తున్న మంత్రి బొత్స

ప్రజాశక్తి -మధురవాడ: ఈనెల 26 నుంచి వచ్చేనెల 9వరకు వైసిపి ఉత్తరాంధ్ర బస్‌యాత్ర చేపడుతుందని రాష్ట్రమంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఈనెల 26న ఇచ్ఛాపురంలో ప్రారంభమై, రోజుకో నియోజకవర్గంలో పర్యటిస్తూ, వచ్చేనెల 9న అనకాపల్లితో ముగుస్తుందన్నారు. బస్‌యాత్రలో భాగంగా ఈ నెల 27న విజయ నగరం జిల్లా గజపతినగరం, 28న భీమిలి,30న పాడేరు, 31న శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసలో బస్‌యాత్ర సభలు ఉంటాయన్నారు.

శుక్రవారం ఎండాడలోని వైసిపి జిల్లా కార్యాలయంలో విలేకరులతో బొత్స మాట్లాడుతూ, అన్ని వర్గాలకు రాజ్యాధికారం అందించాలన్నదే ముఖ్యమంత్రి జగన్ ధ్యేయమని, వెనుకబడిన వర్గాలకు ప్రధాన పదవులు కేటాయించారన్నారు. చంద్రబాబు ఆరోగ్యంపై ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందన్నారు. విశాఖ కేంద్రంగా పాలన సాగాలన్న కోరిక తమలోనూ ఉందన్నారు. రానున ఎన్నికల్లోనూ వైసిపి గెలుస్తుందని, టిడిపికి నాలుగు నెలలే చివరివన్నారు. ముఖ్యమంత్రి జగన్ వాస్తవాలే మాట్లాడారని, ఎవరిపైనా వ్యక్తిగత దూషణలు చేయలేదన్నారు. అమిత్‌షానే కాదు, ఇంకెవరినీ లోకేష్ కలిసినా తమకు అభ్యంతరం లేదన్నారు.ఉత్తరాంధ్ర వైసిపి బస్ యాత్ర షెడ్యూల్‌ను మంత్రుల బృందం ప్రకటించింది. 26న ఇచ్ఛాపురం, 27న గజపతినగరం, 28న భీమిలి, 30న పాడేరు, 31న ఆముదాలవలస, నవంబర్ 1న పార్వతీపురం, 2న మాడుగుల, 3న నరసన్నపేట, 4న ఎస్.కోట, 6న గాజువాక, 7న రాజాం, 8న సాలూరు, 9న అనకాపల్లిలో వైసిపి సామాజిక బస్‌యాత్ర ఉంటుందన్నారు. కార్యక్రమంలో మంత్రులు బూడి ముత్యాల నాయుడు, ధర్మాన ప్రసాదరావు, సీదిరి అప్పలరా, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, కోలగట్ల వీరభద్ర స్వామి, ధర్మాన కృష్ణదాసు, పాలవలస విక్రాంత్, మధ్య శ్రీనివాస్, కోలా గురువులు, వరుదు కల్యాణి పాల్గొన్నారు

ఉత్సాహంగా బాస్కెట్‌బాల్ పోటీలు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కేంద్రమంత్రి నారాయణస్వామి

ప్రజాశక్తి- పిఎం.పాలెం : భారతీయ విద్యా కేంద్రం, విశాఖ జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సహకారంతో చంద్రంపాలెం పాఠశాల గ్రౌండ్‌లో 34వ విద్యాభారతి నేషనల్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించారు. కేంద్రమంత్రి ఎ.నారాయణస్వామి పోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. . అండర్-14 బాలికలు, అండర్-19 బాలుర, బాలికలకు చంద్రంపాలెంలో పోటీలను నిర్వహించారు. విశాఖవేదికగా నాలుగు కేంద్రాల్లో పోటీలను నిర్వహించగా, 21 బాలుర,19 బాలికల జట్లు పాల్గొంటున్నాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలోఆల్ ఇండియా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ముక్తాబ్ సింగ్ బాద్షా, విశాఖ జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ చైర్మన్ టి ఎస్ఆర్ ప్రసాద్, అధ్యక్షులు సునీల్ మహంతి, బిజెపి నేతలు విష్ణుకుమార్‌రాజు, రవీందర్ రెడ్డి, కెఎన్‌పి చక్రవర్తి, నాగరాజు పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీ : జాతీయ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో భాగంగా ఆంధ్రా యూనివర్సిటీ బాస్కెట్‌బాల్ గ్రౌండ్‌లో పలు జట్లు తలపడ్డాయి. ప్రారంభ కార్యక్రమానికి ఎంపీ జివిఎల్.నరసింహారావు, ఎయు విసి ప్రసాదరెడ్డి అతిథులుగా హాజరయ్యారు. వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. భారతీయ విద్యా కేంద్రం చైర్మన్ ప్రొఫెసర్ పిఎస్ అవధాని, విశాఖ జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ చైర్మన్ టిఎస్ఆర్.ప్రసాద్, అధ్యక్షులు సునీల్ మహంతి పాల్గొన్నారు

ప్రత్యామ్నాయ అవకాశాలపై యువత దృష్టి పెట్టాలి



వివిధ పోర్టల్ ప్రారంభోత్సవంలో గీతం విసి

ప్రజాశక్తి- విశాఖపట్నం : వృత్తి విద్యా కోర్సులను అభ్యసించే యువతరం కేవలం ప్రాంగణ నియామకాలను మాత్రమే నమ్ముకోకుండా, స్టార్టప్‌ల ఏర్పాటు, ఉన్నతవిద్య, సివిల్ సర్వీసెస్‌లో ప్రవేశించడం వంటి ప్రత్యామ్నాయ అవకాశాలపై దృష్టి సారించాలని గీతం విసి దయానంద సిద్ధవటం, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ అన్నారు. శుక్రవారం గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ విద్యార్థులకు వివిధ అవకాశాలపై సమాచారం ఇచ్చేందుకు రూపొందించిన వివిధ పోర్టల్స్‌ను ప్రారంభించారు. విద్యార్థులను ప్రోత్సహించడానికి గీతం వెంచర్ డవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుతో పాటు హ్యాకథాన్‌ల నిర్వహణ, విదేశీ విద్యాలయాలలో అవకాశాలపై ఎడ్యుకేషన్ ఫైర్‌ల ఏర్పాటు, సివిల్ సర్వీసు ఉద్యోగాలపై అవగాహన కలిగిస్తున్నామన్నారు. విద్యార్థులు వివిధ అంశాలపై పట్టు సాధించడానికి కురసెరా మాధ్యమం ద్వారా ఆన్‌లైన్ సర్టిఫికేట్ కోర్సులు అందబాటులోకి తెచ్చామన్నారు. కొత్తగా ప్రారంభించిన వివిధ పోర్టల్స్ విద్యార్థులకు మార్గదర్శకం కాగలవన్నారు. గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డిప్యూటీ డైరక్టర్ బి.వికాస్, స్టూడెంట్ లైఫ్ డిప్యూటీ డైరక్టర్ శృతి పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.

మాతృభాషా వాలంటీర్ల

గౌరవ వేతనం విడుదల చేయాలి



సుజాత సల్మాన్

ప్రజాశక్తి-అరకు లోయ :మాతృభాష వాలంటీర్లకు గౌరవ వేతనం విడుదల చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ ఇంచార్జ్ మస్య సుజాత సల్మాన్ అన్నారు శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ, గిరిజన ప్రాంతంలో మాతృ భాషలైన కొండదొర, కొట్టియా పివిటీజి గిరిజన జాతుల విద్యార్థులకు మాతృభాషలో విద్యాభ్యాసం చేయాలన్న సంకల్పంతో సర్వ శిక్ష అభియాన్ ద్వారా గిరిజన ప్రాంతం లో భాష వాలింటరీ వ్యవస్థ ఏర్పాటు చేశారని ఆమె అన్నారు. సుమారు 700 మంది గిరిజన యువతి యువకులు ఆయా పాఠశాలల్లో భాష వాలంటీర్ లుగా పనిచేస్తున్నారని ఆమె అన్నారు. ప్రభుత్వము కేవలము 5వేల గౌరవ వేతనంగా ఇవ్వడం వారి శ్రమ దోపిడి చేయడమేనన్నారు.21 వేలు నెల వారి ఇవ్వాలని, అలాగే ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సి ఆర్ టి ల మాదిరిగా భాష వాలంటీర్లను కూడా రెగ్యులర్ చేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. గత రెండు నెలలుగా జీతభత్యాలు లేక కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్నారని అధికారులు వెంటనే స్పందించి బకాయి వేతనం విడుదల చెయాలన్నారు. రాబోయే మార్చి, ఏప్రియల్ నెలలకు కూడా బడ్జెట్ కేటయింపులు చేసి వెనుక బడిన గిరిజన విద్యార్థులకు మాతృ భాషలో భోధన చేస్తున్న వీరిని న్యాయం చెయాని మొస్య సుజాత సాల్మన్ డిమాండ్ చేశారు.

బైకుల ఢీ: ఒకరికి తీవ్ర గాయాలు



ప్రమాదానికి గురైన బైక్

ప్రజాశక్తి -పెదబయలు రూరల్: మండలంలోని గలగండ పంచాయతీ సిరిసపల్లి గ్రామ సమీపంలో శుక్రవారం రెండు ద్విచక్ర వాహనలు ఎదురెదురుగా వస్తూ ఢీ కొన్నాయి. స్థానికుల కథనం మేరకు... కిముడు బాబురావు తన తండ్రిని బైక్‌పై తీసుకొని వస్తున్నాడు. వనభంగి నుండి వస్తున్న గులిమిందల అజయ్ మోటర్ బైక్‌పై వస్తుండగా రోడ్డుపై దిబ్బలు తప్పించ పోయి ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. గాయపడిన బాధితుడిని పాడేరు జిల్లా ఆసుపత్రికి వైద్యం కోసం తరలించారు.

సమ్మె ఒప్పందాలు అమలు చేయాలి

- కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ పారిశుధ్య కార్మికుల నిరసన

ప్రజాశక్తి -మాధవధార : ఏడు నెలల హెల్త్ అలవెన్స్ బకాయి, తప్పిపోయిన నెలసరి వేతనాల చెల్లింపు, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జివిఎంసి 51వ వార్డు మాధవధార వుడాకాలనీ బస్‌స్టాప్ వద్ద శుక్రవారం పారిశుధ్య కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కంచరపాలెం జోన్ సిఐటియు నేత ఎస్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ గతనెలలో సమ్మె సమయంలో సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన అధికారులు తర్వాత పట్టించుకోకపోవడ దుర్మార్గమన్నారు. 15రోజుల్లో సమస్యలన్నీ పరిష్కరిచకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో పాపారావు, దేవి, లక్ష్మి, పోలయ్య, శ్యామల, లక్ష్మమ్మ సుబ్బమ్మ పాల్గొన్నారు.

గాజువాక: పారిశుధ్య కార్మికుల ఆరోగ్య భరోసా ఖర్చుల నిధులు తక్షణమే విడుదల చేయాలని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గాజువాక జోన్ నాయకులు గొలగాన అప్పారావు డిమాండ్ చేశారు. 69వ వార్డు తుంగ్లాం, షీలా నగర్ ఏరియాలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల జనరల్ బాడీ సమావేశం శుక్రవారం మస్టర్ పాయింటు వద్ద జరిగింది. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ సమ్మె ఒప్పందాల తీర్మానాలను అమలు చేయాలని, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికుల హెల్త్ అలవెన్స్ బకాయి చెల్లించాలని, ఆప్కాస్ ద్వారా మిస్సవుతున్న కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలని కోరారు .కార్యక్రమంలో రామ్మూర్తి, సత్యవతి, రవణమ్మ, విజయ్, ఈశ్వరరావు పాల్గొన్నారు..



సదస్సులో పాల్గొన్న దక్షిణాది రాష్ట్రాల అధికారులతో అజయ్ టిర్కీ

సాంకేతిక సహకారంతో

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : సాంకేతికత సహకారంతో భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, బహుళ ప్రయోజనాలు ఒనగూరుతాయని కేంద్ర గ్రామీణాభివృద్ధి, భూ వనరుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి అజయ్ టిర్కీ పేర్కొన్నారు. ఆ దిశగా అన్ని రాష్ట్రాలూ భూ రికార్డులను నవీకరణ చేయాలని సూచించారు. డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్సు మోడరనైజేషన్ ప్రోగ్రాంలో భాగంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి, భూ వనరుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో విశాఖలోని ఓ హోటల్‌లో శుక్రవారం దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ సదస్సు జరిగింది. భూ సర్వే, రికార్డుల భద్రత, నవీకరణ, మ్యుటేషన్ ప్రక్రియ, భూ సేకరణ, భూ సమీకరణ, రెవెన్యూ చట్టాల అమలు, రెవెన్యూ కోర్టు, ఈ-కోర్టు విధానాలు, స్వామిత్వ పథకం అమలు, ఆర్ఒఆర్ పట్టాల పంపిణీ తదితర అంశాలు సదస్సులో చర్చకు వచ్చాయి. దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ప్రస్తుతం అమలు చేస్తున్న భూ విధానాలు, రికార్డుల నవీకరణ ఇతర ప్రక్రియల గురించి ఆయా రాష్ట్రాల నుంచి వచ్చిన ఉన్నతాధికారులు కేంద్ర బృందానికి వివరించారు. ఈ సందర్భంగా అజయ్ టిర్కీ మాట్లాడుతూ భవిష్యత్తులో తలెత్తే ఎన్నో ప్రశ్నలకు మాతృభూమి పోర్టల్ సమాధానంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ఉన్న అన్ని రకాల ల్యాండ్ రికార్డులను నవీకరించాలని, రాజ్యాంగంలో గుర్తించిన భాషల్లోకి అనువదించాలని సూచించారు. న్యాయపరమైన అంశాల్లో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఈ-కోర్టు విధానానికి అనుగుణంగా వివరాలను అనుసంధానం చేయాలన్నారు. రెవెన్యూ కోర్టు అంశాలను పరిగణనలోకి తీసుకొని పక్కా వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని చెప్పారు. పూర్తి పారదర్శకత ఉండేలా ఎఫ్ఎంబి మ్యాపులను అనుసంధానించాలని, భూ ఆధార్ విధానంలో భాగంగా సంబంధిత రైతుల ఆధార్ నెంబర్లను ఖాతాలకు మ్యాపింగ్ చేయాలని సూచించారు. కేంద్రం అనుసరిస్తున్న భూ సంబంధిత విధానాలకు అనుగుణంగా వివిధ రాష్ట్రాలు తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వే, ల్యాండ్ రికార్డ్సు విభాగం కమిషనర్ సిద్ధార్థ జైన్ మాట్లాడుతూ అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ రైతుల సమక్షంలో భూముల రీ సర్వే ప్రక్రియ నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్రంలో 54 శాతం పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి, భూ వనరుల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సోన్మోని బోరా, పలువురు ఉన్నతాధికారులు, విశాఖ, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్లు డాక్టర్ ఎ.మల్లికార్జున, శ్రీకేష్ లఠ్కర్ తదితరులు పాల్గొన్నారు.

రొమ్ము కేన్సర్‌పై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : కెజిహెచ్‌లో శుక్రవారం రొమ్ము కేన్సర్‌పై అవగాహన సదస్సు జరిగింది. సిఎస్ఆర్ బ్లాక్ అంకాలజీ విభాగంలో నిర్వహించిన ఈ సదస్సులో భాగంగా రేడియో థెరపీ విభాగం ఆధ్వర్యాన 50 మందికి స్క్రీనింగ్ టెస్ట్ చేసి రొమ్ము కేన్సర్‌కి సంబంధించిన కారణాలు, ముందస్తు నిర్ధారణ, చికిత్స విధానాల గురించి అవగాహన కల్పించారు. వార్డులో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బుచ్చిరాజు, కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

ఈస్టర్న్ ఆర్క్ కారు ర్యాలీ ప్రారంభం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : తుర్పు నావికా దళం ఆధ్వర్యంలో తలపెట్టిన 'ది ఈస్టర్న్ ఆర్క్' కారు ర్యాలీని తూర్పు నౌకాదళ కమాండ్ ఫ్లాగ్ ఆఫీసర్, కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్ ప్రారంభించారు. మెసర్స్ టయోటా లిమిటెడ్ సహకారంతో ఈ ర్యాలీ సాగుతోంది.

డిసిఐపై పోర్టు అథారిటీ లేదా ?

డ్రెడ్జింగ్ అధికారుల చుట్టూ ఆరోపణల ఉచ్చు
నకిలీ ధ్రువీకరణ పత్రాలతో ఓ ఉన్నతాధికారి ?
గత మేనేజింగ్ డైరెక్టర్‌పైనా ఇవే ఆరోపణలు
పోర్టుల మంత్రిత్వ శాఖకు ఫిర్యాదుల వెల్లువ



విశాఖలోని డిసిఐ కార్యాలయం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

కొంతమంది అధికారుల కారణంగా డిసిఐ నిత్యం వివాదాలమయంగా మారుతోంది. డ్రెడ్జింగ్ అధికారుల చుట్టూ ఆరోపణలు ముసురుకుంటూనే ఉన్నాయి. కేంద్ర కార్యాలయం విశాఖలో కలిగిన ఏకైక కంపెనీ డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డిసిఐ). దీన్ని ప్రైవేట్‌పరం కాకుండా కొద్దిమంది అధికారులు, కార్మికులు, ఉద్యోగులు, సిపిఎం, సిఐటియు నేతలు పెద్ద ఎత్తున పోరాటాలు సాగించి కాపాడుకోగలిగారు. అయితే ఇటీవల బాధ్యతలు చేపట్టిన అధికారుల కారణంగా డిసిఐ నిత్యం వివాద వార్తల్లో నిలుస్తోంది. వాస్తవానికి వైజాగ్ పోర్టు వాటా దీనిలో అత్యధికంగా ఉండడంతో పోర్టు ఛైర్మన్ ఇక్కడ వ్యవహారాలపై దృష్టిసారించి సమీక్షలు జరపాల్సి ఉంది. అయితే వైజాగ్ పోర్టు అథారిటీ ఛైర్మన్‌గా అంగముత్తు బాధ్యతలు చేపట్టాక డిసిఐ పనితీరుపై దృష్టిసారించలేదన్న విమర్శలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా డిసిఐకు మేనేజింగ్ డైరెక్టర్లుగా వచ్చే వారిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో విక్టర్, నేడు దివాకర్‌పై అవినీతి, ఆర్థిక ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత మేనేజింగ్ డైరెక్టర్‌ను అర్థాంతరంగా బాధ్యతల నుంచీ తప్పించారు. తాజా అధికారిపైనా ఇవే గుసగుసలు వినిపిస్తున్నాయి.

తాజాగా ఏం జరుగుతోంది.

ప్రస్తుత మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న దివాకర్ సంస్థకు ఆర్థికంగా నష్టం చేకూర్చారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఆయన 1987లో ఎస్సీ కోటా స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా షిప్పులో డెక్ కేడెట్‌గా డిసిఐలో చేరారు. 2009లో డిజిఎంగా ఉద్యోగోన్నతి సాధించారు. ఆ తర్వాత పట్టుమని పదినెలలైనా పనిచేయకుండా డిసిఐకు రాజీనామా చేశారు. డిసిఐకి ప్రత్యర్థి సంస్థగా పిలిచే మెర్కటర్ సంస్థలో డిజిఎం ఆపరేషన్స్‌గా జాయిన్ అయ్యారు. రెండున్నర సంవత్సరాలు పనిచేశాక 2012లో డిసిఐలోకి మరలా అడుగుపెట్టారు. సదరు ఉన్నతాధికారి డిసిఐకి రాజీనామా చేసి మెర్కటర్ సంస్థలో చేరాక డిసిఐకి నష్టం చేసేలా వ్యవహరించినట్లు కొందరు ఉద్యోగులు చెబుతున్నారు. ఆ కాలంలోనే రూ.800 కోట్ల విలువైన పనులను డిసిఐ కంటే ఐదు శాతం వరకు అధికంగా కోట్ చేసి సదరు సంస్థ దక్కించుకుంది. దీని వెనుక ఆ అధికారి హస్తం ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

కొనసాగుతున్న విచారణ

విద్యార్హతలను బట్టి చూస్తే ఆయన ఇంటర్ దాటలేదని తెలుస్తోంది. విచారణ ప్రస్తుతం ఆయన సమర్పించిన పత్రాలపై నడుస్తోంది. బికాం అంటూ నకిలీవి సమర్పించినట్లు తెలుస్తోంది. 2020 ఆగస్టులో ఉన్నతాధికారి పోస్టుకు డిసిఐ నోటిఫికేషన్ విడుదల చేశాక ఈ అధికారి ఎస్‌సి సామాజిక తరగతికి చెందిన హిందూ రిలీజియన్‌గా దరఖాస్తులో పేర్కొన్నారు.

అయితే ఆయన ఆ సమయంలో విశాఖలోని చాపల్ బాప్టిస్ట్ చర్చికి వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. క్రిస్టియన్‌గా ఉంటూ ఉద్యోగం కోసం చేసిన దరఖాస్తులో హిందూగా పేర్కొనడం ఏమిటన్న ప్రశ్నలూ వినిపిస్తున్నాయి. అలాగే 2012లోనే బికాం పాసైనట్లు అప్లికేషన్‌తో పాటు సర్టిఫికెట్ సమర్పించారు. తప్పుడు ధ్రువీకరణ పత్రాల సమర్పణపైనా, ప్రత్యర్థి సంస్థకు ఆర్థికంగా మేలు చేసి డిసిఐని దెబ్బతీసిన అంశంపైనా ఆయనపై కేంద్ర పోర్టులు, షిప్పింగ్ మంత్రిత్వ శాఖకు మరోదఫా తాజాగా ఫిర్యాదులు వెళ్లాయి. ఆయన కొద్దిరోజులే ఇన్‌ఛార్జిగా ఉంటారని, తర్వాత పూర్తిస్థాయి అధికారిని డిసిఐకి నియమించనున్నారని పోర్టు అథారిటీ ఉన్నతాధికారులు చెబుతున్నారు.

ఆన్‌లైన్ ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఆన్‌లైన్ ఆటోలకు ఎయిర్‌పోర్టులో పికప్ ఇవ్వాలని విశాఖ ఆటో రిక్షా కార్మిక సంఘం (సిఐటియు) ప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో ఓలా, ఉబర్, రాపిడో, యాపిల్ ద్వారా ఆన్‌లైన్ ఆటో సర్వీస్ చేస్తున్న కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాప్‌ల ద్వారా దాదాపు విశాఖ నగరంలో పది వేల మంది ఆటో కార్మికులు సర్వీస్ అందిస్తున్నారన్నారు. వీరికి ఆ కంపెనీ వారు అనుమతులు ఇచ్చేటప్పుడు పలు రకాల సౌకర్యాలు కల్పించి, ఇప్పుడు ఒక్కొక్కటిగా తొలగించడం తగదన్నారు. తాజా చర్యల వల్ల ఆన్‌లైన్ ఆటో కార్మికులు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. ఓలా కంపెనీకి నగరంలో కార్యాలయమే లేదని, దీంతో తమ కష్టాలను డ్రైవర్లు చెప్పుకోలేకపోతున్నారని తెలిపారు.

వారం రోజులుగా ఎయిర్ పోర్టులో దిగిన ప్రయాణికులకు ఆటో సౌకర్యం లేకుండా యాప్ నుంచి ఆప్షన్ తొలగించారని, ఇది అన్యాయమని అన్నారు. ఎయిర్ పోర్టులో దిగిన సామాన్య, మధ్య తరగతి వారికి ఆటో సర్వీస్ అందుబాటులో లేకపోవడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. సమస్యలను పరిష్కరించకుంటే పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. సమావేశంలో శేషుబాబు, ప్రకాష్, వరప్రసాద్, నేతాజీ పాల్గొన్నారు.

సాధారణ ఛార్జీలతోనే..

దసరాకు ఆర్‌టిసి ప్రత్యేక సర్వీసులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : సాధారణ ఛార్జీలతోనే దసరా పండగకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఎపిఎస్ ఆర్‌టిసి విశాఖపట్నం జిల్లా ప్రజా రవాణా అధికారి ఎ.అప్పలరాజు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 18 నుంచి 30వ తేదీ వరకు అదనంగా 250 బస్సులు నడపనున్నామన్నారు. విజయవాడ, హైదరాబాద్, అమలాపురం, భీమవరం, తదితర దూరప్రాంత బస్సులతో పాటు విజయనగరం, రాజాం, పాలకొండ, పార్వతీపురం, శ్రీకాకుళం, సోంపేట, ఇచ్ఛాపురం, కాకినాడ, రాజమండ్రి ప్రాంతాలకు ఈ ప్రత్యేక బస్సు సర్వీసులు ఉంటాయని తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులకు సంబంధించి ముందుగా టిక్కెట్టు తీసుకొనే సౌలభ్యాన్ని ఏర్పాటు చేశామన్నారు. ముందుగా రిజర్వేషన్ పొందగోరు ప్రయాణికులు అంతర్జాలంలో www.apsrtconline.in లోగానీ, ముఖ్యమైన కూడళ్లలో ఆర్‌టిసికి సంబంధించిన ఎటిబి ఏజెంట్ల వద్దగానీ టిక్కెట్లను రిజర్వు చేసుకోవచ్చునన్నారు. రానుపోను టిక్కెట్ ఒకేసారి బుక్ చేసుకున్న వారికి ప్రయాణ ఛార్జీలో పది శాతం తగ్గింపు సదుపాయం ఉందని వెల్లడించారు.

రూట్ల వారీగా అదనపు బస్సులు ఇలా..

విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌కు 37 బస్సులు, విజయవాడకు 60 బస్సులు, శ్రీకాకుళం, రాజాం, పాలకొండ, పార్వతీపురం, సోంపేట, బొబ్బిలి, పలాసకు 100 బస్సులు, అమలాపురం, భీమవరంనకు 3 బస్సులు, రాజమండ్రికి 25 బస్సులు, కాకినాడకు 25 బస్సులు నడపనున్నట్టు అప్పలరాజు తెలిపారు.

నిలిచిన బిఎస్ఎన్ఎల్ సిగ్నల్

ప్రజాశక్తి - సీలేరు : జీకే వీధి మండలం సీలేరులో బిఎస్ఎన్ఎల్ సెల్ సిగ్నల్స్ శుక్రవారం ఆగిపోవడంతో సెల్ ఫోన్లు మూగపోయాయి. దీంతో వినియోగదారులు అనేక ఇబ్బందులు గురయ్యారు. జీకే వీధిలో బిఎస్ఎన్ఎల్ కేబుల్లో సాంకేతిక లోపాలు తలెత్తడంతో సిగ్నల్ ఆగిపోయింది. అయితే సీలేరులో తరచూ ఇదేవిధంగా సెల్ సేవలు నిలిచిపోతున్నాయని, బిఎస్ఎన్ఎల్ సిబ్బంది పర్యవేక్షణ కొరవడటమే కారణమని వినియోగదారులు ఆరోపించారు. అధికారులు స్పందించి సాంకేతిక లోపాలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని వినియోగదారులు కోరారు.

జగన్ ప్రభుత్వం ఉండేది వంద రోజులే

ప్రజాశక్తి - కలెక్టరేట్ : రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉండేది మరో వంద రోజులు మాత్రమేనని టిడిపి మాజీ మంత్రి, ఉత్తర ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖలో బస్ షెల్టర్ సరిగ్గా కట్టలేకపోయారని, రాజధాని ఎలా చేయగలరని ఎద్దేవా చేశారు. రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ టిడిపికి చివరి రోజులు అంటున్నారని, ఎవరికి చివరి రోజులో ఎన్నికల్లో తెలుస్తాయని అన్నారు. విశాఖలో ఏ మూలకు వెళ్లినా వైసిపి వారి భూ కబ్జాలు బయటపడతాయన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, పశ్చిమ ఎమ్మెల్యే పివిజి.నాయుడు (గణబాబు) పాల్గొన్నారు.

ఎల్ఐసి క్రీడాకారులకు సత్కారం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : వచ్చే నెల 26 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు గోవాలో జరగబోయే ఆల్ ఇండియా ఎల్ఐసి క్రీడల్లో విశాఖపట్నం నుంచి ప్రాతినిధ్యం వహించబోతున్న ఎల్ఐసి క్రీడాకారులను ఎల్ఐసి విశాఖపట్నం డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్ శారదా ప్రసాద్ దాస్ శుక్రవారం సత్కరించారు. ఎస్.కార్తీక్, వి.జోష్న, ఎల్.సురేంద్ర బాబు, జివి.పద్మావతి, బి.శ్రీనివాసరావు సత్కరింపబడిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పర్సనల్ కె.భగవాన్ ప్రసాద్, స్పోర్ట్స్ ప్రమోషనల్ బోర్డు సభ్యులు డాక్టర్ డివిఎస్‌వై.శర్మ, స్పోర్ట్స్ క్లబ్ సెక్రటరీ బి.శ్రీనివాసరావు, స్పోర్ట్స్ కమిటీ మెంబర్ ఎస్.పద్మ పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : నగరంలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు అనేక చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, పెట్టుబడులు, ప్రాథమిక వసతులు, వాణిజ్యం, ఐటి శాఖ మాత్యులు గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం హోటల్ నోవాటెల్‌లో నిర్వహించిన 'స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ మీటింగ్ ఫర్ యాసింగ్ ట్రాఫిక్ అండ్ ఇంప్రూవింగ్ రోడ్ కనెక్టివిటీ' సమావేశంలో టిటిడి మాజీ చైర్మన్ వైవి.సుబ్బారెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశాఖపట్నం పోర్టు చుట్టూ నగరం ఎంతో అభివృద్ధి చెందిందని, దీనితో పాటు స్టీల్ ప్లాంట్, హెచ్‌పిసిఎల్, డాక్‌యార్డ్, బిహెచ్ఇఎల్, ఫార్మా రంగం విస్తరించాయని అన్నారు. అనివార్యంగా విశాఖలో విపరీతమైన ట్రాఫిక్ సమస్య పెరిగిందని తెలిపారు.